

ధాన్యం కొనుగోలు విషయంలో

## రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగొద్దు

4

తహసిల్దార్ కమలాద్రి చారి






# నర్సాపూర్ కాంగ్రెస్‌లో వర్గపోరు

- రాజిరెడ్డి వర్సెస్ ఆంజనేయులు గౌడ్
- ఎవరికీ వారే యమునా తీరే



- కవిత టీఆర్ఎస్‌వైపు కాంగ్రెస్ బిఆర్ఎస్ సర్పంచ్‌లు
- ఇరు పార్టీల నుండి అసంతృప్తులు తెలంగాణ రాష్ట్ర సేన లోకి
- కొల్చారం మండలంలో - జూన్ 2 లోపే చేరికలకు ముహూర్తం
- రంగంలోకి దిగిన తెలంగాణ రాష్ట్ర సేన - పార్టీ మారిన స్పందించని కాంగ్రెస్
- చెరికకు సిద్ధమవుతున్న సర్పంచ్ లు మాజీ సర్పంచ్, ఎంపీటీసీ లు




మెదక్ కొల్చారం (ప్రజాజ్యోతి) :
పదేళ్ల పాటు అధికారంలో లేకున్నా పార్టీనీ వీడకుండా ఉన్న క్రియాశీలక నాయకులు, సర్పంచ్ లు, మాజీ ఎంపీటీసీ లు వర్గ పోరు భరించలేక ప్రత్యమ్నాయ పరిస్థితులను ఎంచుకుంటున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి తో అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చిన సంక్షేమ పతకాలు ఒక్కొక్కటి గా అమలుకు పూనుకుంది.

మిగతా 3లో...

## సింఫనీ పార్క్ హోమ్స్ స్థలాలను పరిరక్షిస్తాం..

- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- కాలనీవాసులతో సమావేశం.. - అధైర్యపడవద్దని భరోసా

పటాన్ చెరు/ప్రజాజ్యోతి
పటాన్ చెరు డివిజన్ పరిధిలోని సింపని పార్క్ హోమ్స్ లో గల కాలనీ స్థలాలను ఆక్రమణలకు గురి కాకుండా పరిరక్షిస్తామని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి కాలనీవాసులకు భరోసాను ఇచ్చారు. గజం స్థలం సైతం కబ్జా కానివ్వమని తెలిపారు. కాలనీ ఏర్పాటు చేసిన సమయంలో కాలనీ అవసరాల కోసం ఆరు వేల గజాల స్థలాన్ని సంబంధిత బిల్డర్ కాలనీకి కేటాయించడం జరిగిందని.. తదనంతరం బిల్డర్ స్వార్థంతో కొందరు వ్యక్తులకు అక్రమంగా రిజిస్ట్రేషన్ చేశారని..

మిగతా 2లో...

## వడ్ల కొనుగోళ్లపై అధికారులతో ఆర్డీవో ప్రత్యేక సమావేశం

ధాన్యం తరలింపులో వేగం పెంచాలని ఆదేశాలు

రైతుల ధాన్యం వెంటనే తీసుకోవాలి -- రైస్ మిల్లర్లకు ఆర్డీవో హెచ్చరిక

4 లో..





# సింఫనీ పార్క్ హోమ్స్ స్థలాలను పరిరక్షిస్తాం..

**- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి. - కాలనీవాసులతో సమావేశం.. - అధైర్యపడవద్దని భరోసా**





**పటాన్ చెరు/ప్రజాజ్యోతి**

పటాన్ చెరు డివిజన్ పరిధిలోని సింపని పార్క్ హోమ్స్ లో గల కాలనీ స్థలాలను ఆక్రమణలకు గురి కాకుండా పరిరక్షిస్తామని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి కాలనీవాసులకు భరోసాను ఇచ్చారు.

గజం స్థలం సైతం కబ్జా కానివ్వమని తెలిపారు. కాలనీ ఏర్పాటు చేసిన సమయంలో కాలనీ అవసరాల కోసం ఆరు వేల గజాల స్థలాన్ని సంబంధిత బిల్డర్ కాలనీకి కేటాయించడం జరిగిందని.. తదనంతరం బిల్డర్ స్వార్థంతో కొందరు వ్యక్తులకు అక్రమంగా రిజిస్ట్రేషన్ చేశారని.. ఈ అంశంపై హైకోర్టులో స్టే ఉన్నప్పటికీ..ఇటీవల కొందరు ఆ భూమి తమకు రిజిస్ట్రేషన్ చేశారంటూ కబ్జా చేసేందుకు ప్రయత్నించడం జరుగుతోందంటూ కాలనీవాసులు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. ఈ అంశంపై చర్చించేందుకు ఆదివారం ఉదయం సింఫనీ పార్క్ హోమ్స్ కమ్యూనిటీ లో నివసిస్తున్న గృహ యజమానులతో ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిబంధనలకు అనుగుణంగా కాలనీ అవసరాల కోసం కేటాయించిన స్థలాన్ని బిల్డర్ కక్కుర్తి తో ఇతరులకు రిజిస్ట్రేషన్ చేయడం చట్టపరంగా నేరమని తెలిపారు. చట్టం ప్రకారం ఈ స్థలం కాలనీకి చెందుతుందని తెలిపారు. ఈ అంశంలో ఎవరైనా తమ స్థలం అంటూ బలప్రయోగానికి దిగితే క్రిమినల్ కేసులు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. కాలనీ వాసులు ధైర్యంగా ఉండాలని.. ఎల్లప్పుడూ సంపూర్ణ సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు. కాలనీ వాసుల విజ్ఞప్తి మేరకు.. ఆంజనేయ స్వామి దేవాలయాన్ని పునర్నిర్మించడం తోపాటు రామాలయం, శివాలయం, అమ్మవారి దేవాలయాలను సైతం సొంత నిధులతో నిర్మిస్తానని హామీ ఇచ్చారు.

**ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి కి ఎల్లప్పుడూ రుణపడి ఉంటాం**

2016లో కాలనీ ఏర్పాటైన నుండి నేటి వరకు అన్ని అంశాల్లో అండగా ఉంటూ తమ కాలనీకి కుటుంబ పెద్దగా వ్యవహరిస్తున్న పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డికి ఎల్లప్పుడు రుణపడి ఉంటామని దిశా కమిటీ సభ్యులు, కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు కాసాల సుధాకర్ అన్నారు. కాలనీ అభివృద్ధిలో ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి పాత్ర మరువలేనిదని అన్నారు. తాము ఎల్లప్పుడూ ఆయనకు అండగా ఉంటామని తెలిపారు. కాలనీలో మౌలిక వసతుల కోసం కేటాయించిన స్థలం అంశంలో ఎమ్మెల్యే సహకారానికి కాలనీ తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పటాన్ చెరు డిప్యూటీ కమిషనర్ జ్యోతి రెడ్డి, జిహెచ్ఎంసి ఈఈ సురేష్ సిఐ వినాయక్ రెడ్డి, మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీధర్ చారి, హమీద్, డిఈ కృష్ణవేణి, కాలనీ అధ్యక్షులు సత్తిరాజు, సత్య రావు, లింగరాజు, విజయ్ రాజ్, తదితరులు పాల్గొన్నారు.

# మురుగునీటి కాలువ

# దుర్వాసన సమస్యకు శాశ్వత పరిష్కారం

**త్వరలో 10 కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపన**

**ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**





**అమీన్ పూర్/ప్రజాజ్యోతి**

బీరంగూడ డివిజన్ పరిధిలోని జయలక్ష్మి నగర్, లక్ష్మి సాయి మెడోస్ కాలనీల మీదుగా వెళ్తున్న ప్రధాన మురుగు నీటి కాలువలో గల బండతో మురుగునీరు ఒకే చోట నిల్వ ఉండడం మూలంగా వెలువడుతున్న దుర్వాసన సమస్యను వారం రోజుల్లో పరిష్కరిస్తామని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి కాలనీవాసులకు హామీ ఇచ్చారు. ఆదివారం అమీన్ పూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందారం నరసింహా గౌడ్ తో కలిసి కాలువను పరిశీలించారు. అనంతరం కాలనీవాసులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారు ఎదుర్కొంటున్న సమస్యలను ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి స్వయంగా తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. వారం రోజుల్లో బండను పూర్తిగా తొలగించి కాలువను శుభ్రపరచాలని జిహెచ్ఎంసి ఇరిగేషన్ ఎఇ గులాం ను ఆదేశించారు. కాలువ దుర్వాసన సమస్యకు శాశ్వత పరిష్కారం చూపెడుతున్నామని తెలిపారు. బీరంగూడ డివిజన్ పరిధిలోని కాలనీలలో మౌలిక వసతుల కల్పనకు ప్రణాళిక బద్ధంగా నిధులు కేటాయిస్తున్నామని తెలిపారు. కాలనీలలో సీసీ రోడ్లు, యుజిడిల నిర్మాణం కోసం 10 కోట్ల రూపాయలు మంజూరు అయ్యాయని.. ఈ నెల 23వ తేదీన శంకుస్థాపన చేయబోతున్నట్లు తెలిపారు. తాము ఎదుర్కొంటున్న సమస్యను విన్నవించిన వెంటనే స్పందించి.. పరిష్కారం దిశగా కృషి చేసిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డికి కాలనీ వాసులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఈఈ సురేష్, కాలనీవాసులు పాల్గొన్నారు.

## స్వచ్ఛతతో సీఎం, పీఎం ప్రశంసలు అందుకునే దిశగా మల్కాపూర్



**తూప్రాన్ ((ప్రజాజ్యోతి) మే 17 :**

తూప్రాన్ మండలం మల్కాపూర్ ఆదర్శ గ్రామంలో స్వచ్ఛతకు గ్రామస్తుల ఐక్యత మరోసారి నిదర్శనంగా నిలిచింది. 401వ వారం స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని రెండవ వార్డులో ఘనంగా నిర్వహించి గ్రామాన్ని పరిశుభ్రంగా తీర్చిదిద్దారు.గ్రామస్తులు, యువత, పంచాయతీ సిబ్బంది కలిసి వార్డులో పేరుకుపోయిన ప్లాస్టిక్ వ్యర్థాలు, చెత్తాచెదారాన్ని పూర్తిగా తొలగించారు. సిసి రోడ్లను చీపుర్లతో ఊడ్చి శుభ్రపరిచి స్వచ్ఛమైన వాతావరణాన్ని సృష్టించారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఆంజనేయులు గౌడ్ మాట్లాడుతూ గతంలో గ్రామస్తుల ఐక్యత, అభివృద్ధి పట్ల ఉన్న నిబద్ధతకు ఆకర్షితులైన అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ స్వయంగా గ్రామాన్ని సందర్శించి భారీగా నిధులు మంజూరు చేశారు. అదే ఐక్యతను కొనసాగిస్తూ ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి, ప్రధాని మోడీ దృష్టిని ఆకర్షించేలా ప్రతి గ్రామస్థుడు గ్రామాభివృద్ధిలో భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు. గ్రామాభివృద్ధి, పరిశుభ్రత, ఐక్యతలో మల్కాపూర్ మరోసారి ఆదర్శ గ్రామంగా నిలుస్తోందని పలువురు అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు జిన్న కృష్ణ, మన్నె తిరుపతి, వేణుగోపాల్, సరిత పరమేష్ గౌడ్, రేఖ నాగరాజు గౌడ్, కృష్ణ ముదిరాజు, ఫీల్డ్ అసిస్టెంట్ కనకరాజు, నాయకులు చంద్రం, కొండల్ రెడ్డి, సత్యం, రాజు, మేకిన్ యువత, పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయిలో మెదక్ జిల్లా విద్యార్థుల ప్రభంజనం



**మెదక్ (ప్రజాజ్యోతి) మే 17 :**

తెలంగాణ మోడల్ యునైటెడ్ నేషన్స్ కార్యక్రమం రాష్ట్రస్థాయిలో 15 16 17 వ తేదిలలో టీజీఐ ఆర్ డీ హైదరాబాద్ లో జరిగిన కార్యక్రమంలో ఉనేసెఫ్ కమిటీలో ఎన్హాన్సింగ్ చైల్డ్ ప్రొటెక్షన్ ఫ్రేమవర్క్స్ టూ ప్రెవేంట్ అండ్ టూ రెస్పాండ్ ఎక్సప్లటేషన్ , ట్రాఫికింగ్, లేబర్ ఎజెండా అంశంలో పదిమందికి విజేతలలో 8 మంది ఎనిమిది మంది విజేతలు మెదక్ జిల్లాకు చెందినవారే అదేవిధంగా మెదక్ జిల్లా నుండి ప్రెస్ సభ్యుడిగా ఎంపికైన శంకరంపేట్ ఆర్ కు చెందిన అబ్బాయికి స్పెషల్ మెన్షన్ అవార్డు రావడం గమనార్హం యూనిసేస్ కమిటీలో భాగంగా స్పెషల్ డెలిగేటుగా పి పూజ శ్రీ హై కమెండేషన్స్ వన్‌గా బి అభిజ్ఞ, హై కమెండేషన్ టు గా ఎల్ వనిషిక, స్పెషల్ మెన్షన్‌గా కె అభిజ్ఞ హానరబుల్ మెన్షన్ లో టీ జయశ్రీ, ఆర్సియా ఫాతిమా, పి ఐశ్వర్య, ఏ సమీక్ష విజేతలుగా నిలిచారు. వీరిలో జిల్లా స్థాయి నుండి ఎన్నికైన 11 మందిలో 9 మంది విజేతలుగా నిలవడం మెదక్ జిల్లాకు గర్వకారణం అని,ఇందుకు కారకులైన అందరికి జిల్లా విద్యాధికారి రాజు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గైడ్ టీచర్‌గా టిలింగమయ్య, జె స్వరూపారాణి, సందీప్ కృష్ణ మరియు రిసోర్స్ పర్సనల్గా ఉన్నం రవిబాబు జడ్పీ హెచ్ ఎస్ బూరుగుపల్లి తిరనగరి నర్సింలు జడ్పీహెచ్ఎస్ నాగసానపల్లి పాల్గొన్నారు.

## పురుషోత్తమ (అధిక) మాసంలో శ్రీ దత్తాత్రేయ స్వామికి ప్రత్యేక పూజలు

**శివ్వంపేట ప్రజాజ్యోతి మే 17:**



మే 17 నుండి జూన్ 15 వరకు పురుషోత్తమ మాసం,అనగా అధికమాసంగా పరిగణించబడుతుంది.ప్రతి మూడు సంవత్స రాలకు ఒకసారి వచ్చే ఈ పవిత్ర మాసానికి హిందూ సంప్రదాయంలో విశిష్టమైన స్థానం ఉంది.ఈ మాసం గురించి బ్రహ్మ వైవార్ధ పురాణంలో విశేషంగా వివరించబడిందని పండి తులు పేర్కొంటున్నారు. ఈ పవిత్ర కాలంలో దానం,జపం, తపస్సు,సేవ,దేవారాధన,గురు సేవలు చేయడం ద్వారా అనేక రెట్లు పుణ్యఫలాలు లభిస్తాయని విశ్వసిస్తారు. ముఖ్యంగా దత్తాత్రేయ స్వామివారికి దక్షిణ,అర్చన,పాదపూజలు చేయడం అత్యంత శ్రేయస్కరమని ఆధ్యాత్మిక వేత్తలు సూచిస్తున్నారు.ఈ సందర్భంగా శ్రీ గురు పీఠం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉన్న శ్రీ దత్తాత్రేయ పంచాయతన,కలియుగ దత్తావతార గురుపరంపర దేవాలయంలో ప్రతిరోజు అభిషేకం, శతనామార్చన,హారతి, పాదుకా పూజలు నిర్వహించబడనున్నాయి.భక్తులు తమకు తోచిన విధంగా దానధర్మాలు సమర్పించి స్వామివారిని ఆరాధించవచ్చని నిర్వాహకులు తెలిపారు.ఈ మాసంలో భక్తిశ్రద్ధలతో ఆరాధన చేస్తే శత్రుబాధలు తొలగడం, అరిషడ్వర్గాల నుండి విముక్తి,మనశ్శాంతి,సంతానప్రాప్తి, రుణబాధల నివారణ,దీర్ఘకాలిక వ్యాధుల నుండి ఉపశమనం, కుటుంబ కలహాల నివారణ వంటి అనేక శుభఫలాలు కలుగుతాయని విశ్వాసం.గ్రహదోషాల ప్రభావం తగ్గి,రాబోయే ఆపదల నుండి రక్షణ లభిస్తుందని భక్తులు నమ్ముతారు. అదేవిధంగా,ఈ రోజు నుండి ప్రతి సాయంత్రం దేవాలయంలో శ్రీ దత్తాత్రేయ స్వామి చరిత్ర పారాయణం నిర్వహించబడుతుంది. భక్తులందరూ పాల్గొని చరిత్ర శ్రవణం,స్మరణ,మననం ద్వారా స్వామివారి అనుగ్రహం పొందాలని ట్రస్ట్ నిర్వాహకులు కోరారు.ఈ విషయాన్ని ట్రస్ట్ చైర్మన్ జిన్నారం పెద్దగోని రమాదేవి శివకుమార్ గౌడ్ తెలిపారు,

## ఆర్ట్ ఆఫ్ గివింగ్ సంస్థ ఆధ్వర్యంలో యువ క్రీడాకారులకు ప్రోత్సాహం




**రాయికోడ్ మే17(ప్రజాజ్యోతి)**

ఆందోల్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ ఆధ్వర్యంలో ఆర్ట్ ఆఫ్ గివింగ్ స్వచ్ఛంద సంస్థ గ్రామీణ యువ క్రీడాకారులకు వాలీబాల్ కిట్లను పంపిణీ చేసింది. మండల కేంద్రం లో ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో పలువురు యువ క్రీడాకారులు పాల్గొన్నారు. ఆర్ట్ ఆఫ్ గివింగ్ స్వచ్ఛంద సంస్థ స్థాపించి 13 సంవత్సరాలు పూర్తైన సందర్భంగా గ్రామీణ ప్రాంత యువత శారీరక దారుఢ్యం,మానసిక ఉల్లాసం పెంపొందించుకునేలా క్రీడలను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో వాలీబాల్ కిట్లను అందజేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు చేవెళ్ల విటల్, మండల ప్రధాన కార్యదర్శి కొల్లూర్ శంకర్, రాయికోడ్ గ్రామ సర్పంచ్ రాధా తుకారం, ఉప సర్పంచ్ శివకుమార్, నాయకులు సంగమేశ్వర్, రాజు, మాణిక్యం, ఆరిఫ్, సిద్దు, నర్సింలు తదితరులతో పాటు వాలీబాల్ క్రీడాకారులు పాల్గొన్నారు.

# నర్సాపూర్ కాంగ్రెస్‌లో వర్గపోరు

- రాజిరెడ్డి వర్సెస్ ఆంజనేయులు గౌడ్ - ఎవరికీ వారే యమునా తీరే
- కవిత టీఆర్ఎస్‌వైపు కాంగ్రెస్ బిఆర్ఎస్ సర్పంచ్‌లు
- ఇరు పార్టీల నుండి అసంతృప్తులు తెలంగాణ రాష్ట్ర సేన లోకి
- కొల్చారం మండలంలో - జూన్ 2 లోపే చేరికలకు ముహూర్తం
- రంగంలోకి దిగిన తెలంగాణ రాష్ట్ర సేన - పార్టీ మారిన స్పందించని కాంగ్రెస్
- చెరికకు సిద్ధమవుతున్న సర్పంచ్ లు మాజీ సర్పంచ్, ఎంపీటీసీ లు



**మెదక్ కొల్చారం (ప్రజాజ్యోతి) :**

పదేళ్ల పాటు అధికారంలో లేకున్నా పార్టీనీ వీడకుండా ఉన్న క్రియాశీలక నాయకులు, సర్పంచ్ లు, మాజీ ఎంపీటీసీ లు వర్గ పోరు భరించలేక ప్రత్యమ్నాయ పరిస్థితులను ఎంచుకుంటున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి తో అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చిన సంక్షేమ పతకాలు ఒక్కొక్కటి గా అమలుకు పూనుకుంది. అసెంబ్లీ ఎన్నికలలో నర్సాపూర్ టికెట్ ఆశించిన గాలి అనిల్ కుమార్ కు మద్దత్తుగా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, సోమన్న గారి రవీందర్ రెడ్డి లు సంపూర్ణ మద్దత్తు ప్రకటించిన పార్టీ అధిష్టానం టికెట్ గాలికి ఇవ్వకుండా నర్సాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థిగా ఆవుల రాజిరెడ్డి ప్రకటిస్తూ పోటి చేసే అవకాశం కల్పిస్తూ అధిష్టానం టికెట్ కేటాయిస్తూ బి పామ్ అందించగా బిఆర్ ఎస్ అభ్యర్థి గా పోటీ చేసిన సునీతా రెడ్డి చేతిలో ఓటమి చెందారు. ఓటమి చెందిన రాజిరెడ్డి ప్రజలలో నిత్యం పర్యటిస్తూ సాధాక బాధాకాలను తీరుస్తూ ముందుకు సాగుతున్నారు.టిక్కెట్ వద్ద మొదలైన వర్గ పోరు ఇంతింతై వటుడింతై అనే చందంగా నియోజకవర్గంమే కాకుండా జిల్లా వ్యాప్తంగా ప్రధాన నాయకులు చీలి పోవడంతో ఇరు వర్గాలు ఏర్పడ్డాయి.ఏర్పడిన కొన్నాళ్ళకే అభ్యర్థి గా పోటి చేసిన ఓటమి చెందిన వారికే బాధ్యతలు ఇవ్వాలనే ప్రభుత్వం పార్టీ యోచించి నియోజకవర్గం ఇంచార్జిగా ఆవుల రాజిరెడ్డి ని రాష్ట్ర అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ నియామకం చేయడంతో సెగ్మెంట్ లోని కొల్చారం, కౌడిపల్లి, చిలిపిచేడ్, నర్సాపూర్, శివ్వంపేట, వెల్దుర్తి, మసాయిపేట మండలాల్లో నిత్యం పర్యటిస్తూ ఉండగా జిల్లా పార్టీ అధ్యక్ష ఎన్నికల కోసం రాష్ట్ర కాంగ్రెస్ అధిష్టానం జిల్లా నాయకులు, మండలాల ముఖ్య నాయకుల నుండి అభిప్రాయ సేకరణ చేపట్టింది. దింతో పార్టీ జిల్లా అధ్యక్ష పదవీకోసం నర్సాపూర్ సెగ్మెంట్ నుండి ఆంజనేయులు గౌడ్, ఇంచార్జిగా ఉన్న ఆవుల రాజిరెడ్డి లు పోటి పడ్డారు. కాగా రాష్ట్ర నాయకులు మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి సహకారంతో తిరిగి రెండవ సారి అధ్యక్షునిగా ఆంజనేయులు గౌడ్ ను రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నియామకం చేసింది. ఇక్కడి వరకు బాగానే ఉన్న జిల్లా లోని నర్సాపూర్ సెగ్మెంట్ లోనే జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, జిల్లా గ్రంధాలయం చైర్మన్ చిలుముల సుహాసిని రెడ్డి ఉండడంతో విరితో పాటు జిల్లా పార్లమెంట్ ఇంచార్జి గాలి అనిల్ కుమార్ లు ఒక వర్గంగా ఏర్పడడంతో సెగ్మెంట్ లోని అభివృద్ధి కార్యక్రమాలకు



మరే ఇతర చిన్న చిన్న పంక్షన్ లకు సైతం వేరు వేరు గా హాజరువుతున్నారు. సెగ్మెంట్ లో మంత్రి పర్యటన ఉన్నపుడే అందరు కలిసినట్టు మంత్రి ప్రోగ్రాం అయ్యే వరకు అంటి ముట్టనట్టు ఉంటున్నారు. గత రెండు మూడు నెలల క్రితం శివ్వంపేట, హత్నర మండలాల్లో ప్రధాన నాయకులు చీలి వర్గం ఏర్పడినట్టు మండలాల్లోని గ్రామాలలో ఏర్పడి ఇరువర్గాలకు ఘర్షణ లు జరిగిన సంఘటనలు ఎన్నో ఉన్నాయి.ఒకే పార్టీలో ఇలా జరుగడంతో కాంగ్రెస్ శ్రేణులు, స్థానిక ఎన్నికల్లో గెలుపొందిన సర్పంచ్ లు అభివృద్ధి పనుల కోసం ఎటు వైపు వెళ్లాలో అర్థం కానీ పరిస్థితి నెలకొంది.వర్గ పోరు తట్టుకోలేక విసుగు చెందిన అప్పాజీ పల్లి, వెంకటాపూర్, నాయిని జలాల్ పూర్,రాంపూర్, పోతిరెడ్డి పల్లి, సర్పంచ్ లతో పాటు మండలంలోని రంగంపేట్, పైతర, కోనాపూర్, ఎనగండ్ల, మాందాపూర్, వరిగుంతం, అంసాని పల్లి, పోతంశెట్టి పల్లి, సంగాయి పెట్ గ్రామాల ముఖ్యం శ్రేణులందరు తెలంగాణ రాష్ట్ర సేన వైపు వెళ్లేందుకు సిద్ధమవుతున్నట్టు విశ్వసనియ సమాచారం .గ్రామ, మండల స్థాయిలో జరుగుతున్న పరిణామాలను పార్టీ అధిష్టానం చక్కబేడుతుందా లేదా చూద్దాం.

తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత 'తెలంగాణ రాష్ట్ర సేన' (౧=ూ) పేరుతో కొత్త రాజకీయ పార్టీని ఏర్పాటు చేసి, ప్రజలు మరియు నాయకులను చేర్చుకునేందుకు ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారు. పాత ఉద్యమకారు లను, యువతను మరియు అసంతృప్త నాయకులను పార్టీలోకి ఆకర్షించడంపై ఆమె దృష్టి ప్రత్యేక సారించారు.

### ప్రధాన ఆకర్షణలు మరియు చేరికల వ్యూహం

పాత ఉద్యమకారులకు ఆహ్వానం తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించి, ప్రస్తుతం గుర్తింపు లేని ద్వితీయ శ్రేణి నాయకులు, సామాజిక వర్గాల వారిని కవిత తన పార్టీలోకి చేర్చుకుంటున్నారు. నియోజకవర్గాల్లో పర్యటనలు చేస్తూ ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకోవడానికి మరియు స్థానిక నాయకులతో సమావేశాలు



నిర్వహించడానికి ఆమె జిల్లాల వారీగా విస్తృత పర్యటనలు చేస్తున్నారు.బీఆర్ఎస్, కాంగ్రెస్ లక్ష్యంగా కేటీఆర్ నాయకత్వంపై అసంతృప్తితో ఉన్న బీఆర్ఎస్ సీనియర్ నేతలకు తన పార్టీ ఒక ప్రత్యామ్నాయ వేదికగా నిలుస్తుందని ఆమె ప్రచారం చేస్తున్నారు.ఈ నేపథ్యంలో కొల్చారం మండలంలో 21 గ్రామపంచాయతీ లకు గాను బి ఆర్ ఎస్ మద్దత్తు దారులు 14 కాంగ్రెస్ మద్దత్తు తో 5 గురు బీజేపీ ఇద్దరు సర్పంచ్ లుగా గెలుపొందారు. కానీ వర్గ పోరును సహించలేక కాంగ్రెస్ నుండి అభివృద్ధికి నిధులు అందక బిఆర్ ఎస్ ను వీడి పెద్ద ఎత్తున మాజీ ఎమ్మెల్సి కవిత పార్టీ లోకి వెళ్లేందుకు రంగం సిద్దమైంది.

### జూన్ 2 డెడ్ లైన్

తెలంగాణ ఉద్యమకారుల డిమాండ్లను నెరవేర్చాలని కాంగ్రెస్ ప్రభుత్వానికి అల్టిమేటం జారీ చేశారు. డిమాండ్లు నెరవేరకపోతే భారీ ఎత్తున ప్రత్యక్ష ఆందోళనలు చేపడతామని, దీనిద్వారా ఉద్యమకారుల మద్దతు కూడగడుతున్నారు.

# వడ్ల కొనుగోళ్లపై అధికారులతో ఆర్డీవో ప్రత్యేక సమావేశం

**ధాన్యం తరలింపులో వేగం పెంచాలని ఆదేశాలు**

**రైతుల ధాన్యం వెంటనే తీసుకోవాలి -- రైస్ మిల్లర్లకు ఆర్డీవో హెచ్చరిక**





**వెల్దుర్తి (ప్రజాజ్యోతి) మే 17:**
వెల్దుర్తి తహసీల్దార్ కార్యాలయంలో తూప్రాన్ ఆర్డీవో జయచంద్రారెడ్డి ఆధ్వర్యంలో వడ్ల కొనుగోళ్లపై అత్యవసర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఐకేపీ, ప్యాక్స్, ఎఫ్‌పీవో ప్రతినిధులు, ఏఎస్ఐలు, గిర్దావర్లు, గ్రామ పాలన అధికారులు మరియు కొనుగోలు కేంద్రాల ఇన్‌చార్జిలతో సమావేశమైన ఆర్డీవో మండలంలోని ప్రతి కొనుగోలు కేంద్రం పనితీరును సవివరంగా పరిశీలించారు. ఎక్కడ ధాన్యం తూకాలు పెండింగ్‌లో ఉన్నాయో, ఏ కేంద్రాల్లో లారీల కొరత ఉందో, హమాలీల సమస్య ఎంతవరకు ఉందో, రైస్ మిల్లర్లు బస్తాలను సకాలంలో తీసుకుంటున్నారా లేదా అనే అంశాలపై ఆరా తీశారు. రైతులు ఇబ్బందులు పడే పరిస్థితి ఎక్కడా ఉండకూడదని స్పష్టం చేశారు. వెల్దుర్తి మండలానికి అనుబంధంగా ఉన్న నాలుగు రైస్ మిల్లులకు పౌరసరఫరాల శాఖ కేటాయించిన లక్ష్యాలు, ఇప్పటివరకు తీసుకున్న ధాన్యం పరిమాణంపై ప్రత్యేకంగా సమీక్ష నిర్వహించారు. ప్రతి మిల్లు తన సామర్థ్యానికి అనుగుణంగా వెంటనే ధాన్యాన్ని లిఫ్టింగ్ చేయాలని, ఆలస్యం చేస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు రైతుల ధాన్యం ఒక్క గింజ కూడా వర్షాలకు తడవకుండా తక్షణమే తూకాలు పూర్తి చేసి మిల్లులకు తరలించాలని ఆదేశించారు. కొద్ది రోజుల్లో వర్షాలు వచ్చే సూచనలు ఉన్న నేపథ్యంలో అన్ని కొనుగోలు కేంద్రాల్లో యుద్ధప్రాతిపదికన పనులు పూర్తి చేయాలని సూచించారు. రైస్ మిల్లర్లు నిర్లక్ష్యం ప్రదర్శిస్తే కఠిన చర్యలతో పాటు అవసరమైతే బైండోవర్ కేసులు నమోదు చేస్తామని ఆర్డీవో గట్టిగా హెచ్చరించారు. రైతుల ప్రయోజనాల విషయంలో ఎలాంటి రాజీ ఉండదని స్పష్టం చేశారు. అనంతరం హస్తాల్పూర్ వడ్ల కొనుగోలు కేంద్రం, శ్రీ బాలాజీ రైస్ మిల్ మరియు మహాగణపతి రైస్ మిల్‌లను ఆర్డీవో స్వయంగా సందర్శించి పరిస్థితిని పరిశీలించారు. ఇప్పటికే వచ్చిన లారీలను నిల్వ ఉంచకుండా వెంటనే ఖాళీ చేసి రైతులకు సహకరించాలని మిల్లు యజమానులకు సూచించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ శ్రీనివాస్, ఆర్ఐ నర్సింగ్ యాదవ్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

### టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి,జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ చేతుల

# మీదుగా ప్రతిభావంతులైన విద్యార్థులకు నగదు పురస్కారాలు



**ప్రజా జ్యోతి సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్:సంగారెడ్డి, మే 17:**
ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళికలో భాగంగా "విద్య విజయోత్సవం" వేడుకలను ఆదివారం సంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. విద్యా, క్రీడా రంగాల్లో రాష్ట్ర, జాతీయ స్థాయిలో విశిష్ట ప్రతిభ కనబరిచిన 11 మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.10 వేల నగదు చెక్కు, ప్రశంసా పత్రం, జ్ఞాపికలను అతిథులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు, ప్రభుత్వ జూనియర్ కళాశాలల విద్యార్థులు ప్రైవేట్ విద్యాసంస్థలకు దీటుగా అత్యుత్తమ ఫలితాలు సాధించడం గర్వకారణమని అభినందించారు. విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించి సంగారెడ్డి జిల్లాకు, తమ తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. సమాజ అభివృద్ధికి తమ వంతు పాత్ర పోషించాలని సూచించారు.

**నగదు పురస్కారాలు అందుకున్న విద్యార్థులు :**

కుమ్మరి మౌనిక – జడ్‌పిహెచ్‌ఎస్ మల్కాపూర్, కొండాపూర్ – పదో తరగతిలో ద్వితీయ ర్యాంక్ (592/600)

నంపల్లి ధనలక్ష్మి – జడ్‌పిహెచ్‌ఎస్ మల్కాపూర్, కొండాపూర్ – పదో తరగతిలో తృతీయ ర్యాంక్ (588/600)

పెద్దపట్నం ధరణి – జడ్‌పిహెచ్‌ఎస్ యెద్దుమైలారం, కంది – పదో తరగతిలో తృతీయ ర్యాంక్ (588/600)

ఎ. గాయత్రి -గురుకుల బాలికల కళాశాల, జహీరాబాద్ – ఇంటర్మీడియట్‌లో ప్రథమ ర్యాంక్ (992/1000)

ఎం. అరవింద- గురుకుల బాలికల కళాశాల, జహీరాబాద్ – ఇంటర్మీడియట్‌లో ప్రథమ ర్యాంక్ (992/1000)

బి. నిఖిత – గురుకుల బాలికల కళాశాల, జహీరాబాద్ – ఇంటర్మీడియట్‌లో ద్వితీయ ర్యాంక్ (991/1000)

కె. రుత్విక రెడ్డి – జడ్‌పిహెచ్‌ఎస్ బీరంగూడ, అమీన్‌పూర్ – జాతీయ స్థాయి బ్యాడ్మింటన్ క్రీడాకారిణి

ఎం. స్మితక – జడ్‌పిహెచ్‌ఎస్ కానుకుంట, ఆర్‌సీ పురం – వుషు క్రీడలో ముఖ్యమంత్రి కప్-2025 విజేత,వి. ప్రియాంక – కస్తూర్బా బాలికల విద్యాలయం, పుల్కల్ – జాతీయ స్థాయి ఆత్యా పాత్యా క్రీడాకారిణి కమ్మరి పూజ – కస్తూర్బా బాలికల విద్యాలయం, కొండాపూర్ – ఇంటర్మీడియట్(ఎం పి హెచ్ డబ్ల్యు)లో ఫస్ట్ ర్యాంక్ (965/1000)

లక్ష్మి పద్మావతి – తెలంగాణ మోడల్ పాఠశాల, వెలిమల – ఇంటర్మీడియట్ ఎం ఈ సి విభాగంలో ప్రథమ స్థానం (912/1000) అలాగే పదో తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షల్లో వెనుకబడిన విద్యార్థుల కోసం ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహించి వారిని ఉత్తీర్ణులుగా తీర్చిదిద్దిన ఆదర్శ పాఠశాలల ఉపాధ్యాయులు, సిబ్బందిని ప్రత్యేకంగా అతిథుల చేతుల మీదుగా సత్కరించి ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలోజిల్లా విద్యాశాఖ అధికారి ఎస్. వెంకటేశ్వర్లు, అదనపు సంచాలకులు శంకర్, సమగ్ర శిక్ష సమన్వయ కర్తలు, మండల విద్యాశాఖ అధికారులు జిల్లా విద్యా సమన్వయ మండలి కార్యదర్శి లింబాజీ, బాలయ్య, తాజుద్దీన్, భీమగౌండ, వెంకటస్వామి, సిద్ధారెడ్డి, వివిధ మండలాల విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### ధాన్యం కొనుగోలు విషయంలో

# రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగొద్దు

**తహసిల్దార్ కమలాద్రి చారి**



**శివ్వంపేట ప్రజాజ్యోతి మే 17:**
శివ్వంపేట మండల పరిధిలోని దొంతి గ్రామంలో ఉన్న కామాక్షి రైస్ మిల్ ను ఆదివారం తహసీల్దార్ కమలాద్రి చారి సందర్శించారు. ఈ సందర్భంగా రైస్ మిల్ ధాన్యం విక్రయాల ప్రక్రియను పరిశీలించిన తహసీల్దార్ రైతులతో మాట్లాడారు. రైతులు సమన్వయంతో వ్యవహరించి,క్రమ సంఖ్య ప్రకారం మిల్‌కు రావాలని సూచించారు. అలాగే ఎలాంటి తొందరపాటు లేదా గందరగోళం లేకుండా నిబంధనలు పాటించాలని తెలిపారు. అదేవిధంగా,రైస్ మిల్ యాజమాన్యం రైతులకు పూర్తిస్థాయిలో సహకరించి, ధాన్యం కొనుగోలు ప్రక్రియలో ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది కలిగిన ఎద్దు అని సూచించారు. రైతుల సౌకర్యం,పారదర్శకత మరియు వేగవంతమైన సేవలందించడమే ప్రభుత్వ లక్ష్యమని తహసీల్దార్ కమలాద్రి చారి పేర్కొన్నారు.

# నాయుడు గురుస్వామి సేవలు ఆదర్శనీయం

**సదాశివపేట అయ్యప్ప ఆలయంలో ఘన నివాళులు**



**ప్రజా జ్యోతి సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్**
సదాశివపేట పట్టణంలోని శ్రీ అయ్యప్ప దేవాలయంలో కీర్తిశేషులు నాయుడు గురుస్వామి సంస్మరణ సభ భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించారు. అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి సదాశివపేటతో పాటు సంగారెడ్డి జిల్లా నలుమూలల నుంచి గురుస్వాములు, ప్రముఖులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఈ సంస్మరణ సభలో పాల్గొన్న సంగారెడ్డి, సదాశివపేట గురుస్వాములు.. నాయుడు స్వామి సమాజానికి, అయ్యప్ప సేవా సమితికి చేసిన విశేష సేవలను గుర్తుచేసుకున్నారు. అయ్యప్ప స్వాముల సేవలో ఆయన ఎల్లప్పుడూ ముందుండేవారని, ఆయన భక్తిమార్గం, సేవాతత్పరత అందరికీ ఆదర్శనీయమని కొనియాడారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ ఘన నివాళులు అర్పించారు. ఈ భక్తిపూర్వక కార్యక్రమంలో పట్టణ ప్రముఖులు, అధికారులు పాల్గొన్నారు. నివాళులు అర్పించిన వారిలో:గోనె శంకర్ ఆర్.ఐ. సుధాకర్,చింత గోపాల్, ఓదెల రవీందర్,చెన్నాకర్ దాకూరి అశోక్ గౌడ్,ఓదెల విలాస్,ఎర్ర నరసింహ గౌడ్,అగ్రమ్మిది రాచన్న,వీరితో పాటు కీర్తిశేషులు నాయుడు,గురుస్వామి కుటుంబ సభ్యులు, అయ్యప్ప సేవా సమితి సభ్యులు మరియు స్థానిక భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## జాతీయ రహదారి పై తనిఖీ నిర్వహించిన పోలీసులు



కల్హేర్ 17.మే. ప్రజాజ్యోతి
సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రమైన కల్హేర్ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో జాతీయ రహదారి161 ఖానాపూర్ బి ఎక్స్ రోడ్డు వద్ద ఆదివారం ముమ్మరంగా వాహనాల తనిఖీలు నిర్వహించారు. వాహనదారుల డ్రైవింగ్ లైసెన్స్, రిజిస్ట్రేషన్ పత్రాలు, ఇన్సూరెన్స్ వివరాలను పరిశీలించి, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కేసులు నమోదు చేశారు. ఈ సందర్భంగా పోలీసులు ప్రజలకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. పోలీసుల తనిఖీలతో వాహనదారులు తమకు సంబంధించిన అన్ని సమకూర్చడంలో నిబంధనమై పోలీసులు అడిగిన పత్రాలతో సిద్ధంగా ఉన్నట్టు వాహనదారులు తెలిపారు ప్రయాణికుల సౌలభ్యమే పోలీసులకు అన్ని రకాల సహకారం అందించడానికి మేము ముందు ఉంటామని ప్రయాణికులు వాహనదారులు తెలిపారు.

## ఆడబిడ్డ పెళ్లికి అండగా "పెళ్లి కానుక"

**కల్యాణ లక్ష్మి -షాదీ ముబారక్ తరహాలో**

**రూ.11,116 ఆర్థిక సహాయం**

**మాట నిలబెట్టుకున్న మామిడిపల్లి**

**సర్పంచ్ షబానా నాజ్ మహబూబ్ పటేల్**



రాయికోడ్ మే 17 (ప్రజా జ్యోతి):
గ్రామ పంచాయతీ ఎన్నికల సమయంలో గ్రామ ప్రజలకు ఇచ్చిన హామీని రాయికోడ్ మండలం మామిడిపల్లి గ్రామ సర్పంచ్ షబానా నాజ్ మహబూబ్ పటేల్ నిలబెట్టుకున్నారు. గ్రామంలోని ఆడబిడ్డల వివాహాలకు తన వంతు సహాయంగా రూ.11,116 నగదు అందిస్తానని ప్రకటించిన ఆమె, ఆ కార్యక్రమానికి ఆదివారం శ్రీకారం చుట్టారు. మామిడిపల్లి గ్రామానికి చెందిన హంజా పటేల్ కుమార్తె రెహానా బేగం వివాహానికి హాజరైన సర్పంచ్ షబానా నాజ్ మహబూబ్ పటేల్ నూతన వధూవరులను ఆశీర్వదించి, ఆడపడుచు కానుకగా రూ.11,116 నగదు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు సర్పంచ్ చేపట్టిన ఈ వినూత్న కార్యక్రమాన్ని అభినందించారు. గ్రామంలోని పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఈ సహాయం ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బాబర్ పటేల్, బీఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు హసన్ పటేల్, పంచాయతీ కారోబార్ ఫక్రొద్దీన్, నాయకులు చాకలి శంకర్, కత్తెర సతీష్, రవి, సాజిద్, మహమూద్, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ విద్య

**విద్య ద్వారానే సమాజ వికాసం**

**రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**





జగిత్యాల : ప్రభుత్వ పాఠశాలల్లో కార్పొరేట్ స్థాయి విద్యను అందించడమే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష్యమని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న విద్యా వారోత్సవాల్లో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆదివారం పాల్గొన్నారు. విద్యా వారోత్సవాల్లో భాగంగా పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో జగిత్యాల జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లాలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ హాజరయ్యారు. ద

ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి మాట్లాడుతూ పేద ప్రజలకు కార్పొరేట్ స్థాయి విద్యను అందించాలని లక్ష్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యా వ్యవస్థలో అనేక సంస్కరణలు తీసుకువస్తున్నారని మంత్రి తెలిపారు. ఇందులో భాగంగా ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన మరియు ఉపాధ్యాయుల కొరత లేకుండా చర్యలు తీసుకోవడంతో పాటు విద్యార్థులు శారీరకంగా దృఢంగా ఉండడానికి నాణ్యమైన భోజనం అందించాలని నిర్ణయించినట్లు మంత్రి వివరించారు. వచ్చే విద్యా సంవత్సరం నుండి అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఉదయం పూట అల్పాహార పథకం ప్రవేశపెడుతున్నట్లు మంత్రి తెలిపారు. విద్యతోనే సమాజ మార్పు అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భావిస్తున్నారని వారి ఆలోచనలకు అనుగుణంగా ప్రభుత్వ పాఠశాలలో జరుగుతున్న విద్యార్థులు చదువులో రాణించి మంచి ఫలితాలు సాధించాలని మంత్రి పిలుపునిచ్చారు. జగిత్యాల జిల్లాలో పదవ తరగతిలో 98. 88% ఉత్తీర్ణత సాధించి రాష్ట్రంలోనే నాలుగో స్థానంలో నిలిచినందుకు జిల్లా విద్యాశాఖ అధికారులను జగిత్యాల జిల్లా ఉపాధ్యాయులను మంత్రి ఈ సందర్భంగా అభినందించారు. జగిత్యాల జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాల కల్పనకు నిధులతో మౌలిక సదుపాయాలు కల్పించడానికి చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. రూ. 8కోట్ల అంచనాతో ప్రతిపాదనలు పంపినట్లు మంత్రి తెలిపారు.జగిత్యాల జిల్లాలో ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులను అభినందించి నగదు పురస్కారాలను మంత్రి అందజేశారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ తో పాటు జిల్లాలోని వివిధ ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

# లారీల కొరతతో రోడ్డెక్కిన చింతకుంట గ్రామ రైతులు



జగిత్యాల
జగిత్యాల జిల్లా కథలాపూర్ మండలం చింతకుంట గ్రామానికి చెందిన రైతులు లారీల కొరతతో పాటుగా ధాన్యం కొనుగోళ్లలో జరుగుతున్న జాప్యాన్ని నిరసిస్తూ కోరుట్ల–వేములవాడ ప్రధాన రహదారిపై దుంపేట గ్రామం వద్ద బైఠాయించి ధర్నా చేపట్టారు. చింతకుంట గ్రామ కొనుగోలు కేంద్రాల్లో కుప్పలు తెప్పలుగా ధాన్యపు సంచులు పేరుకుపోవడంతో పాటుగా వరి ధాన్యం కొనుగోళ్లలో తీవ్ర జాప్యం జరుగుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా పలువురు రైతులు రాష్ట్ర ప్రభుత్వం, స్థానిక ఎమ్మెల్యే వెంటనే స్పందించి కొనుగోలు కేంద్రాల్లో ఉన్న వరి ధాన్యాన్ని త్వరితగతిన కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నాగం భూమయ్య, ఉప సర్పంచ్ పోకతోట లింబాద్రి, సోమ దేవేందర్ రెడ్డి, రొక్కం తిరుపతి రెడ్డి, చెదలు శేఖర్, కాటిపెల్లి చిన్న భూమా రెడ్డి, బీర్ల మల్లేశం, తోట రాకేష్, నల్లూరి స్వామి, బూర్గు రమేష్, సోమ మహిపాల్ రెడ్డి, గంగ మల్లయ్య, కాటిపెల్లి వెంకట రెడ్డి, కాటిపెల్లి భూమా రెడ్డి, కుంట జలంధర్, నిమ్మల చిన్న రాజా రెడ్డి, మంతెన రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.